క్లుప్తంగా

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేయడానికి ప్రతీ నాయకుడు, కార్యకర్తలు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన లింగంపేట మండలం కొండాపూర్, ముంబోజిపేట, ముంబోజిపేట తండా, రాంపూర్ గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల నాయకులు ఎల్లమయ్య, రాంరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్, అశోక్ తదితరులున్నారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): 18 ఏళ్లు పూర్తయిన యువతకు ఓటుహక్కుపై అవగాహన కల్పించి వారు పేర్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో పొలిటికల్ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం పార్టీల నాయకులు సాయిబాబా, గోపి, నర్సింలు, బాలకిషన్, రజాక్ తదితరులున్నారు.

రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



మద్నూర్ : మహరాష్ట్రలోని ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సంజయ్‌ది దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు సాయిలు, నాయకులు రమేష్, విఠల్ ఉన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



కామారెడ్డి టౌన్ : ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సొంటెం సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 3 రోజులు పాటు విరాళాలు సేకరిస్తున్నామన్నారు. వడ్ల వెంకన్న, శంకర్‌గౌడ్, కిషన్, శ్రీనివాస్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియామకమైన నాగిరెడ్డిపేట మండలంలోని బంజరకు చెందిన నగేశ్‌ను బుధవారం కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి



రాజంపేట : కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రప్రణీత్ రెడ్డి సూచించారు. బుధవారం ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలం ఎల్లారెడ్డి పల్లి, ఎల్లారెడ్డిపల్లి తండా, ఎల్లాపూర్ తండా గ్రామాల్లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండల యూత్ అధ్యక్షులు సల్మాన్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు వినోద్, డివిజన్ అధ్యక్షులు మదనలాల్, మండల సీనియర్ ఉపాధ్యక్షులు భీమరి శ్యామయ్య, ఉపాధ్యక్షులు శ్రీధర్, బన్సీలాల్ ఉన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

కామారెడ్డి అర్బన్ : జిల్లాలోని వివిధ మండలాల్లో కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది పీఆర్‌టీయూ తెలంగాణ సభ్యత్వం తీసుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంబీర్ మనోహర్‌రావు, జె.లక్ష్మీనారాయణలు తెలిపారు.



దోమకొండలో శోభాయాత్రలో యువకుల నృత్యాలు



ఎల్లారెడ్డిలో గణనాథుల శోభాయాత్ర



ఎల్లారెడ్డి పెద్ద చెరువులో గణనాథుల నిమజ్జనం

ప్రశాంతంగా ముగిసిన శోభాయాత్ర

జిల్లావ్యాప్తంగా గణనాథుల నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగింది. మండపాల నుంచి విఘ్నేశ్వరులను అందంగా అలంకరించిన వాహనాలపై ప్రతిష్ఠించి నృత్యాలు మేళతాళాల మధ్య స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



పాల్కంపేటలో వినాయక విగ్రహ శోభాయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు



ఎల్లారెడ్డిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు



బాన్సువాడలో..



గోపాల్‌పేటలో గణేశ్ మండపం వద్ద కుంకుమార్చన



జీజీపేటలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



భిక్కనూరులో వినాయక శోభాయాత్రలో ఆర్యవైశ్యులు



ఇస్రోజీవాడిలో..

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

దోమకొండ : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ కోరారు. బుధవారం ప్రజాపాలన రెండో రోజు మండల కేంద్రంలోని గడికోట వద్ద పిచ్చిమొక్కలను ఆయన తొలగించారు. గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి హాజరై పరిసరాల్లోని పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, జీపీ కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంత రెడ్డి తదితరులున్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో పారిశుధ్య పనులను ఎంపీవో మలహరి బుధవారం పరిశీలించారు. గ్రామంలోని వీధుల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా, మురికి కాల్వల్లో పూడిక తీయించారు. రోడ్ల పక్కన, వీధుల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తొలగించారు. జీపీ కార్యదర్శులు శ్రావణ్‌కుమార్, అశ్వక్ సిబ్బంది ఉన్నారు.



గడికోట వద్ద పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎంపీడీవో తదితరులు

చదవడం రాయడం నేర్పించాలి



నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని చిన్న ఆరేపల్లి, బ్రాహ్మణపల్లి, వెల్గనూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను బుధవారం విద్యాశాఖ నోడల్ అధికారి తిరుపతిరెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న ప్రతిఒక్కరికీ చదవడం, రాయడం రావాలన్నారు. హెచ్‌ఎం జనార్దన్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

అల్మాజీపూర్‌లో లడ్డూ రూ. 42 వేలు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజీపూర్ గ్రామానికి చెందిన రవి బుధవారం గణపతి లడ్డూను వేలంలో రూ. 42 వేలకు దక్కించుకున్నారు.

గ్రామాల్లో 'స్వచ్ఛతా హీ సేవ'



నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండలంలోని చిన్న ఎడ్గి, కంఠాలి జీపీల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలను బుధవారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాలు పకడ్బందీగా చేయాలన్నారు. ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు ఉన్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. దీంతోపాటు స్వచ్ఛతపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మండలంలోని బంజరతండాలో పాఠశాలలో ఎంపీడీవో ప్రభాకరచారి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. కార్యదర్శి మమత కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి



దోమకొండ : స్వయం సహాయక సంఘంలోని మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బుధవారం దోమకొండ మండలంలోని ముత్యంపేట్‌లో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్, కిరాణం, బట్టల షాపులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చిరు వ్యాపారాలు ప్రారంభించిన మహిళలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఐకేపీ డీపీఎంలు సుధాకర్, రమేష్ బాబు, ఏపీఎం రాజు, సీసీలు శ్రీనివాస్ తదితరులున్నారు.

పౌష్టికాహారాన్ని అందించాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని వైద్యుడు రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని ఉప ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఐదేళ్లలోపు చిన్నారులకు వైద్యపరీక్షలు చేయడమే కాకుండా పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. తాడ్వాయితో పాటు కృష్ణాజీవాడి, బ్రాహ్మణపల్లి, చిట్యాల తదితర గ్రామాలకు చెందిన పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ శివలక్ష్మి, ఏఎన్‌ఎం సాబెరాబేగం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

రామారెడ్డిలో..

రామారెడ్డి : రామారెడ్డి పీహెచ్‌సీ పరిధిలోని పోసానిపేట్, ఇస్సనపల్లి రామారెడ్డి, అన్నారం పీహెసీ పరిధిలోని రెడ్డిపేటలో బుధవారం అంగన్‌వాడీలోని చిన్నారులకు ప్రత్యేక వైద్య పరీక్షలు వైద్యాధికారి సురేష్, అన్నారం డాక్టర్ మానస నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పద్మ, జ్యోతి, శోభ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.



తాడ్వాయిలోని ఆరోగ్యకేంద్రంలో చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు రాజశేఖర్

ఆధ్యాత్మికం

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

కామారెడ్డి అర్బన్: ప్రతి బుధవారం అన్నదానంలో భాగంగా స్థానిక అయ్యప్ప ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాస్, ప్రతినిధులు మల్లేష్ యాదవ్, నీలరాజు, పబ్బ వేణు, నక్క శ్రీనివాస్, ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నవదుర్గ వ్రతం



కామారెడ్డి అర్బన్ : స్థానిక తూర్పు హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీశారదా ఆదిశంకర ఆలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా శ్రీనవదుర్గ సామూహిక వ్రతం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కే.మహిపాల్‌రెడ్డి, ప్రతినిధులు, అర్చకులు సతీష్‌పాండే పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

భిక్కనూరు : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌గౌడ్‌ను భిక్కనూరు మాజీ ఎంపీపీ గాలిరెడ్డి, దోమకొండ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తిర్మల్‌గౌడ్ బుధవారం సన్మానించారు. తెయూ చరిత్రలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా తొలిసారిగా ఎంపికైన సుధాకర్‌గౌడ్ పేరు వర్సిటీ చరిత్రలో నిలిచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజయ్య, లలితరెడ్డి, యాలాద్రి, నారాయణ సునీత, సరితలు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

భిక్కనూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీనాథ్ బదిలీపై వెళ్తున్నందును బుధవారం అధ్యాపకులు విద్యార్థులు ఆయనను సన్మానించారు. అలాగే బదిలీపై వెళ్తున్న ఎకనామిక్స్ అధ్యాపకుడు మహేందర్, రికార్డు అసిస్టెంట్లు రబ్బని,రాజలను సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యాక్రమంలో అధ్యాపకులు, నాన్‌టీచింగ్ అధ్యాపకులు శ్రీనివాస్, రఘువీర్ తదితరులున్నారు.



సుధాకర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న తిర్మల్‌గౌడ్

పాఠశాలల తనిఖీ



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని పూర్యా నాయక్ తండా, సజ్జ నాయక్ తండా, యాచారం, లక్ష్మి నాయక్ తండాల్లో ఉన్న పాఠశాలలను బుధవారం జెడ్పీ సీఈవో చందర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలను రాబట్టారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. జీపీలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోలో వ్యవసాయాధికారుల సభ్యత్వం



కామారెడ్డి అర్బన్ : టీఎన్‌జీవో కేంద్ర సంఘం పిలుపు మేరకు జిల్లాలో సంఘం ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం వ్యవసాయశాఖలోని 98 మంది విస్తీర్ణాధికారులకు సభ్యత్వం అందజేసినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయ విస్తీరణాధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జే.శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్‌ల నాయకత్వంలో సభ్యత్వం తీసుకున్నారని పేర్కొన్నారు.

21 వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

గాంధారి(ఎల్లారెడ్డి) : జీపీలో వార్డుల వారీగా ప్రదర్శించిన ఓటరు జాబితాలపై అభ్యంతరాలుంటే ఈ నెల 21 వరకు దరఖాస్తులు తీసుకోవాలని ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్ అన్నారు. బుధవారం ఆయన మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేశ్వర్‌తో కలిసి పంచాయితీ కార్యదర్శులు, ఉపాదిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి వారికి సూచనలు చేశారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మండల పరిష్ కార్యాలయంలో గురువారం అన్ని పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : పంచాయతీలు, వార్డుల వారిగా సిద్ధం చేసిన ఓటరు జాబితాపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితా ఉందని తప్పొప్పులు, కొత్త ఓటర్ల నమోదుపై అవగాహన కల్పిస్తామన్నారు.



మాట్లాడుతున్న ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్

నేడు విద్యుత్ అంతరాయం

రాజంపేట : రాజంపేట మండల కేంద్రంలో గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనంలో భాగంగా నేడు(గురువారం) ఉదయం 9 గంటల నుంచి నిమజ్జనం పూర్తయ్యేవరకు రాజంపేట మండల కేంద్రంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని లైన్‌మన్ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

సొసైటీ ఏర్పాటుకు తీర్మానం



రామారెడ్డి : రామారెడ్డి మండల కేంద్రంగా రైతుల అవసరాలకు అనుగుణంగా సొసైటీని ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా వడ్లూర్ ఎల్లారెడ్డి సింగిల్ విండోలో బుధవారం తీర్మానించినట్లుగా డైరెక్టర్ గొల్లపల్లి లక్ష్మా గౌడ్ తెలిపారు. రామారెడ్డిలో సింగిల్ విండోను ఏర్పాటు చేసి రైతులకు సేవలను మరింత విస్తృతపర్చాలనే ఉద్దేశంతో తీర్మాణ ప్రతీని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు పంపించినట్లుగా డైరెక్టర్ లక్ష్మారెడ్డి తెలిపారు.

టీకాలు వేయించాలి



భిక్కనూరు : మహిళలు తమ ప్రసవాలను ప్రభుత్వాసుపత్రుల్లోనే చేయించుకోవడంతో పాటు వారి పిల్లలకు తప్పనిసరిగా అక్కడే వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ విద్య అన్నారు. బుధవారం భిక్కనూరు పీహెచ్‌సీని సందర్శించారు. ఇసన్నపల్లిలోని సబ్‌సెంటర్‌ను తనిఖీచేశారు. భిక్కనూరు పీహెచ్‌సీ వైద్యులు దివ్య, మనోజ్, సాధన, ఎంపీహెచ్‌ఈవో వెంకటరమణ, హెల్త్‌అసిస్టెంట్ సతీష్ పాల్గొన్నారు.

ఓజోన్ పొరను రక్షించుకోవాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఓజోన్ పొర పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవానం ఓజోన్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చంద్రకాంత్, అధ్యాపకులు శంకరయ్య తదితరులున్నారు.

ఉపాధి మార్గాలను చూపాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా గ్రామీణప్రాంత మహిళలకు అనేక ఉపాధిమార్గాలను చూపి నాగిరెడ్డిపేట మండలం జిల్లాలోనే ముందుండేలా చూడాలని జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి మురళీకృష్ణ సూచించారు. నాగిరెడ్డిపేట మండల సమాఖ్య కార్యాలయంలో సీసలు, వీవోఏలతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా గ్రామీణప్రాంత మహిళలకు తగిన ఉపాధి మార్గలను చూపి బ్యాంకులింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలను ఇప్పించాలన్నారు. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత, సీసీలు నారాయణ, రమేష్, దత్తు తదితరులున్నారు.

కిసాన్ సంఘ్ కమిటీల ఎన్నిక



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి, మాలపాటి గ్రామాల్లో బుధవారం భారతీయ కిసాన్ సంఘ్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు బోల కిష్టయ్య, ఉపాధ్యక్షుడు నీల రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఆకుల బాల్‌రాజు, కోశాధికారి కొరవోయిన సాయిలు, 12 మంది సభ్యులను ఎన్నుకున్నారు. మాలపాటి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా ఎల్లమోల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు కొమ్ముల సాయిలు, ప్రధాన కార్యదర్శి కంపె రాజయ్య, కోషాధికారి మినుముల రాజశేఖర్‌రెడ్డి, 12 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

సంక్షిప్తం

నేడు రాజకీయ పార్టీలతో సమావేశం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో నేడు పొలిటికల్ నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీవో ప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీపీల్లో ఉంచి ఓటరుజాబితాలో పొరపాట్లు ఉంటే మధ్యాహ్నం 2గంటల్లోగా చెప్పాలని, అనంతరం సమావేశం ఉంటుందన్నారు.

21న ఓయూలో మహిళా విద్యావేత్తల సమ్మేళనం

భిక్కనూరు : అఖిల భారత మహిళ విద్యావేత్తల సమ్మేళనాన్ని ఈనెల 21వ తేదీ శనివారం హైదరాబాద్‌లోని ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ సెంట్రల్ యునివర్సిటీ ప్రొఫెసర్‌లు త్రివేణి, షీలా సూర్యనారాయణ అన్నారు. బుధవారం సౌత్‌క్యాంపస్‌లో దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓయూ అధ్యాపకురాలు భాగ్యలక్ష్మి, సౌత్‌క్యాంపస్ అధ్యాపకులు రమాదేవి, సునీత, కనకయ్య తదితరులున్నారు.

సీనియర్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

మద్నూర్ : మద్నూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎమ్మెల్యే నాగనాథ్ సేట్ తనయుడు బీజేపీ సీనియర్ నాయకుడు, ప్రజా సేవకులు తమ్మేవార్ రమేశ్ సేట్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర అధికార మీడియా ప్రతినిధి, ఆదిలాబాద్ పార్లమెంట్ ప్రభారి అల్జాపూర్ శ్రీ జీవన్, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మృతుని తండ్రి రమేష్ తమ్మేవార్‌కు ధైర్యం చెప్పారు.

క్రీడాకారులు వివరాలివ్వాలి

కామారెడ్డి అర్బన్ : రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పతకాలు సాధించిన వారితో పాటు పాల్గొన్నవారు తమ వ్యక్తిగత వివరాలతో పాటు విద్యార్హతలు, ఏఏ క్రీడల్లో పాల్గొన్నది వివరాలతో ఈనెల 20వ తేదీలోగా ఇవ్వాలని జిల్లా యువజన, క్రీడల అధికారి కేఎస్ జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుంచి పతకాలు సాధించిన వారితో పాటు పాల్గొన్న వారు వివరాలు అందించాలని, 96181 26053లో సంప్రదించవచ్చన్నారు.

23న ఖోఖోలో ఎంపికలు..

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలస్థాయి ఖోఖో క్రీడాకారుల ఎంపిక ఈనెల 23న నిర్వహిస్తున్నట్లు పీఈటీ నోముల మధుసూదన్‌రెడ్డి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 బాలుర బాలికలకు ఎంపికలు నిర్వహిస్తామని, గర్గుల్ జిల్లా పరిషత్‌లో పోటీలు ఉంటాయన్నారు. 94942 59901లో సంప్రదించాలన్నారు.

నిలిచిన ఆరోగ్యశ్రీ సేవలు



కామారెడ్డి టౌన్ : ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమ్మెలో భాగంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఆరోగ్యశ్రీ ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ కార్యాలయం ముట్టడించి ధర్నా చేశారు. ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఆరోగ్య మిత్రలను డీపీవో క్యాడర్‌గా నియమించాలని, కనీస వేతనం రూ. 27వేలు చెల్లించాలని తదితర డిమాండ్లతో వారు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతిపత్రం ఇచ్చారు.ఆరోగ్యశ్రీ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యుడు విష్ణువర్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్, జిల్లా కార్యదర్శి సాయిబాబా ఉన్నారు.